# సందేహాలు - సమాధానాలు

కాలమిస్టు : శ్రీ సి. రమేష్, e:mail : sturamesh@hotmail.com

కె. గిరిప్రసాద్, మొరసానపల్లి, చిత్తూరు జిల్లా

సందే : డి.ఎస్.సి. 2003లో ఎంపికైన మా మొదటి ఇంక్రిమెంటు తేదీ 26-11-2008. మా ఎం.ఇ.ఒ.గారు ఈ నెలలో 6 రోజులకు మాత్రమే ఆర్థిక లాభం వస్తుందంటున్నారు. సరియేనా?

సమా : కాదు. నెల మధ్యలో వార్షిక ఇంక్రిమెంటు వుండే ప్రశ్నే లేదు. (G.O.Ms.No. 133 F&P dt. 13-5-1974) మొదటి ఇంక్రిమెంటు 12 నెలల కాలం ముగియక ముందే మంజూరవుతుంది. (G.O.Ms.No. 192 F&P dt. 1-8-1974) ఆ విధంగా మీ ఇంక్రిమెంటు తేదీ 1-11-2008 నుండే మంజూరవుతుంది. ఆర్థిక లాభం కూడా ఆ తేదీ నుంచే.

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Grade Increment - Regulation of increments on the 1st of the month - Orders Issued.

FINANCE AND PLANNING (FR.II) DEPARTMENT

G.O.Ms.No.133 Dt.13-5-1974.

Read the following:-

Government of India, Ministry of Finance (Department to Expenditure) Office memo. No. F.1 (22) E III(A)73 dt. 17-1-74.

The Government of India have issued orders in their office memorandum cited to the effect that increments of Government servants be admitted from First of the month in which they fall due under the operation of the normal

rules and orders regulating increments.

Those orders shall apply to all state Government servants (excluding class I officers) and shall take effect from 1-6-74.

Necessary amendments to rules will be issued seperately.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

B.P.R.Vithal,
Secretary to Government.

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Education - Establishment - Teacher's working under Zilla Parishads, Panchayath Samithis in the State - Regulation of grade increments on the 1st of the month - Orders issued.

EDUCATION (G) DEPARTMENT

G.O.Ms.No.546

Dt. 5-7-74.

Read the following:

G.O.Ms.No.133-Finance and Planning (FR.)Department dt. 13-5-74.

ORDER:

The Chairman and President of Z.Ps and Panchayat Samithis in the State are informed that the orders issued in G.O.Ms.No. 133, Finance and Planning (FR-II) Department dt. 13-5-1974 (Copy enclosed) shall apply to all the teachers working under the Z.Ps and Panchayat Samithis in the State and shall take effect from 1-6-74. They are requested to take action accordingly.

2. This order issued with the concurrence of Finance Department, vide their U.O.No.3095/862-F.R.II/74-1, dt. 18-6-1973.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

R.V.Krishuan,
Deputy Secretary to Government.

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**FIN. & PLG. (FIN. WING-F. VII) DEPARTMENT**

**Memo.No. 49643-A2111-FR-II-74-1** **Date: 6-10-1974**

Sub: Grade increments - Regulation of increments on the 1st of the month – Certain clarification - Issued.

Read: 1. G.O.Ms. No. 133, Fin. & Plg. (Fr.II) Department, dt. 3-5-1974.

2. G.O.Ms.No. 192, Fin. & Plg. (FR-II) Department. dt. 1-8-1974.

APUS

**

In the G.O.s cited orders were issued regarding regulation grade increments on the first of the month in which they fall due under the operation of the normal rules. In the implementation of these orders certain doubts are likely to arise and hence the following clarifications are Issued.

1. How the increments will be regualted if the employees happen to be on leave on the first of the month?

C. An employee during leave gets leave salary and not duty pay, An increment accorded during leave cannot therefore be drawn during leave. The increment in such cases will be drawn from the date of resumption of duty on return form leave.

2. How the increment will be regulated in cases in which there is postponement due to employees proceedings on leave without pay which is not counted for increment?

C. The postponement of normal increment will be worked out as per the existing rules and orders. If the postponed increment falls on any date of a month, it will be granted from the first of that month.

3. When the date of appointment of employee is say 19.12.73 can he be given increment on 1.12.74 before completing twelve months in the higher post?

C. In the case of initial appointment or promotion accuring after 1.6.74, it is inheren in the orders that the first increment will be drawn earlier before completing the normal incremental period of 12 months.

4. Periods of service at the same stage count for increment. If by counting broken periods the date of next increments falls on a date later than be allowed on the specific date, when

the employee completes one year service at the same stage or on the first of the month if the broken periods together become less than one complete year?

C. Increment will be payable from the first of the month which the next increment falls due after counting the broken periods equal to one year provided the Government servant has also been holding the post from the first of the month, to the date it falls due. In case he is not folding the post on the first of the month the increment will be granted from the date it falls due.

5. How to regulate the grant of increment when the normal increment is with held for specified period and the period of such penality expires after the first of the month?

C. The orders will not apply to cases where increments are with held as a measure of penality. Increment in such cases will be granted / restored from the date of penality ceases. However the subsequent normal increments will be regulated according to the orders cited i.e. from the first of the month.

6. Advance enhanced increments are allowed on the date of passing of certain examinations. Will these increments be allowed from the first of the month in which these become due?

C. These orders relate to only drawal of normal increments in the prescribed scales and are not applicable to advance by entranced increments due to passing of certain examinations. Such increments, if permissible will be governed by the rules and orders. However the subsequent normal increments will be regulated according to orders cited i.e., from the first of the month.

Action may be taken accordingly.

**B.P.R. VITTAL**
Secretary to Government.

## EDUCATION (H) DEPARTMENT

Letter No. 1654/H1/77-1

Hyderabad,
Dt.13-5-1977.

From:
Sri V.V.Subrahmanyam, Assistant Secretary to Government
Education Department.

To
Sri M.J.Manikya Rao, M.L.C. Railpet, Guntur.

Sir,

**Sub:** Education - Regulation of increment on the first of the month - Claification-Regarding.

Ref: From Sri M.J.Manikya Rao, M.L.C. Lr. dt. 29-1-77

With reference to your letter cited I am directed to inform you that the orders issued in G.O.Ms.No.133, Finance & planning (F.P.II) Dt.13-5-74, have already been extended to the teaching and non-teaching staff working under private managements and municipalities by education department through G.O.Ms.No.234, Edn, (G.1) Dept., dt.1-3-75.

Further I am directed to inform that the increment due after 1-6-74 in the middle of the month, may be shifted to first of the month and the benefit may be claimed from the first of the month.

[illegible] was
claimed also
1st Month [illegible]

Yours faithfully,
(Sd) V.V.Subrahmanyam,
Asst.Secretary to Government.

## లీప్ సంవత్సరంలో ఫిబ్రవరి 29న చేరిన వారికి ఫిబ్రవరిలోనే ఇంక్రిమెంటు ఇవ్వాలని డైరెక్టర్ ఉత్తర్వులు

# PROCEEDINGS OF THE COMMISSIONER AND DIRECTOR OF SCHOOL EDUCATON (FAC):: ANDHRA PRADESH :: HYDERABAD

**Rc.No. 2091/D2-1/2010** **Dated: 21.07.2010**

**Sub:** School Education - Increments - Leap Year - Regulation of increment dates in leap year - Certain Clarification Issued - Reg.

**Read:** Letter from DEO, Adilabad Rc.No.B7/15187/2010, dated: 09/05/2010.

***

The attention of the District Educational Officer, Adilabad is invited to his letter read above and he is informed that the persons who join into duty on 29th February of leap year their annual grade increments should be admitted from 1st of the month February of every year and their service should be counted in the month of February only.

A.Satyanarayna Reddy

For Commissioner and Director of School Education

Supplied by STUAP
Piduguralla Mandal Unit

# వార్షిక ఇంక్రిమెంటు - తెలుసుకొనవలసిన విషయములు.

సి. రమేష్,
అధ్యక్షులు,
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్,
కర్నూలు జిల్లా శాఖ.

"ఒక సంవత్సర కాలముపాటు సంతృప్తిగా సేవలందించిన ఉద్యోగికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని వార్షిక ఇంక్రిమెంటు" అంటారు.

ప్రాథమిక నిబంధనలు (Fundamental Rules) రూలు - 24లో ఇలా వుంది. An increment shall be ordinarily be drawn as a matter of course on the due date unless it is with held. ఒక ఉద్యోగిపై ఆరోపణలు, ఛార్జీషీటు పెండింగులో వుంటే తప్ప ఇంక్రిమెంటు నిలపరాదని దీనర్థం.

## 1. ఇంక్రిమెంటు తేది :

1-6-74 నుండి G.O.Ms.No. : 133 ఆర్థిక మరియు ప్రణాళిక, తేది : 13-5-74 ప్రకారం నెల మధ్యలోని ఇంక్రిమెంటు తేది అదే నెల మొదటి తేదీకి మార్చబడినది. G.O.Ms.No.546, విద్య తేది 5-7-74 ద్వారా ఈ సౌకర్యం ఉపాధ్యాయులకు వర్తింపచేయబడినది. విద్యా సంచాలకుల వారి ఉత్తర్వులు RC No. 3781/74 తేది 31-12-74 ద్వారా పలు సందేహాలు నివృత్తి చేయబడినవి.

అందులో కొన్ని :-

1. ఉద్యోగి సెలవులో వున్నప్పుడు వార్షిక ఇంక్రిమెంటు మంజూరు చేయరాదు. డ్యూటీలో చేరిన తర్వాతనే మంజూరు చేయాలి.
2. ఉద్యోగి మొట్టమొదటి వార్షిక ఇంక్రిమెంటు 12 నెలలు పూర్తి కాకుండానే మంజూరు చేయబడుతుంది.

ఉదా: ఒక ఉద్యోగి నియామకం తేది 19-12-73. అతని మొట్టమొదటి వార్షిక ఇంక్రిమెంటు 1-12-74 నాటికి మంజూరు చేయబడుతుంది.

అదే విధంగా ప్రమోషన్ సందర్భంలోనూ ఈ నియమం వర్తిస్తుంది.

ఉదా: ఒక ఉద్యోగి ప్రమోషన్ వచ్చిన తేది 25-10-1974 అనుకుంటే అతని తదుపరి ఇంక్రిమెంటు తేది 01-10-75 అవుతుంది.

చాలా కార్యాలయాలలో ఉద్యోగుల సర్వీసు పుస్తకములలో ఇంక్రిమెండు తేదీని 14-10-99 అని వ్రాసి ఆర్థిక లాభం 1-10—99 అని వ్రాస్తారు. ఇది తప్పు. ఇంక్రిమెంటు తేది 1-10-99 అని వ్రాయాలి.

ఇలా వ్రాయకపోవడం వలన నూతన వేతన స్కేళ్లలోనికి ఆప్షన్ ఇచ్చేటప్పుడు, సీనియర్ జూనియర్ ప్రీపోన్మెంట్ (Preponement) సందర్భాలలో ఇబ్బందులు ఏర్పడుతాయి.

## 2. ఇంక్రిమెంటునకు పరిగణింపబడు కాలము :

1. ఒక వేతన స్కేలులో ఉద్యోగి చేసిన డ్యూటీ కాలము.
2. అన్ని రకాల సెలవులు - సంపాదిత సెలవు, కమ్యూటేషన్ సెలవు, అర్ధవేతన సెలవు (జీత నష్టపు సెలవు తప్పు).
3. డిప్యూటేషన్‌పై పనిచేసిన కాలము.
4. అనుమతించబడిన మేరకు జాయినింగు కాలము.

5. పై పోస్టులో గడిపిన కాలము క్రింది పోస్టులో ఇంక్రిమెంటునకు లెక్కింపబడుతుంది.
6. ప్రత్యేక సెలవులు మరియు వెకేషన్ (Vacation) కాలము.
7. ఉద్యోగం చేస్తూ పొందిన శిక్షణా కాలము (డ్యూటీగా పరిగణించబడినపుడు మాత్రమే).

**3. ఇంక్రిమెంటునకు పరిగణింపబడని కాలము :**

1. జీత నష్టపు సెలవు ఇంక్రిమెంటునకు లెక్కింపబడదు. జీత నష్టపు సెలవు వాడుకున్న రోజులు ఇంక్రిమెంటు వాయిదాపడుతుంది. F.R. 26 (a) ప్రకారం. ఇంక్రిమెంటునకు పరిగణింపబడనట్టి కాలమును ఉద్యోగి ఇంక్రిమెంటు తేదీనకు కలుపగా వచ్చు తేది అతని ఇంక్రిమెంటు తేదీ అవుతుంది.

ఒక ఉద్యోగి సాధారణ ఇంక్రిమెంటు తేది 01-01-2000 అనుకొని. సదరు ఉద్యోగి 10-8-99 నుండి 10-9-99 వరకు (మొత్తం 41 రోజులు) జీత నష్టపు సెలవు వాడుకున్నడని అనుకుంటే అతని ఇంక్రిమెంటు క్రింది విధంగా వాయిదా పడుతుంది.

| | | ది | నె | సం |
|---|---|---|---|---|
| 1. సాధారణ ఇంక్రిమెంటు తేది | – | 01 | 01 | 2000 |
| 2. 1-8-99 నుండి 31-8-99 వరకు | – | 00 | 01 | 00 |
| 3. 1-9-99 నుండి 10-9-99 వరకు | – | 10 | 0 | 0000 |
| | | 11 | 2 | 2000 |

అయితే G.O.Ms.No. 133 F&P తేది 13-5-74 మరియు ప్రభుత్వ మెమో 49643/F.R.II తేది 6-10-74 ప్రకారం పై ఉద్యోగి ఇంక్రిమెంటు తేది 01-2-2000 అవుతుంది.

**4. జీత నష్టపు సెలవు వాడుకున్ననూ ఇంక్రిమెంటు వాయిదా పడనటువంటి సందర్భము :**

G.O.Ms.No. 43 F&P తేది 5-2-76 ప్రకారం వైద్య కారణాలపై శాస్త్ర సాంకేతిక ఉన్నత విద్యకై, ఇంకా ఉద్యోగి పరిధిలో లేని కారణాలపై జీత నష్టపు సెలవు వాడుకున్న సందర్భాలలో 6 నెలల కాలం వరకు సెలవు కాలాన్ని ఇంక్రిమెంటుకు లెక్కించు అధికారము ప్రభుత్వం శాఖాధిపతులకు ఇచ్చినది. (ఉపాధ్యాయుల విషయంలో కమీషనరు మరియు విద్యా సంచాలకుల వారు).

**5. సస్పెన్షన్ అయిన సందర్భాలలో :**

సస్పెన్షన్ కాలమును రెగ్యులేట్ చేయు విధానము బట్టి ఈ పీరియడును ఇంక్రిమెంటుకు లెక్కించడం. లెక్కించకపోవడం జరుగుతుంది.

1. సస్పెన్షన్ తర్వాత ఆ కాలమును On duty గా గుర్తిస్తే సదరు కాలము ఇంక్రిమెంటునకు లెక్కింపబడుతుంది.
2. సస్పెన్షన్‌ను అర్హతగల సెలవుగా పరిగణిస్తే ఆ కాలము కూడా ఇంక్రిమెంటునకు లెక్కింపబడుతుంది.
3. సస్పెన్షన్‌ను జీతనష్టపు సెలవుగా పరిగణిస్తే ప్రభుత్వ Memo No. 11382/F.R.II తేది 16-6-64 ప్రకారం ఆ కాలాన్ని. ఉద్యోగి పరిధిలో లేని కారణాలుగా భావించకుండా అన్ని రోజులు ఇంక్రిమెంటు వాయిదా వేస్తారు.

6 నెలలకంటే ఎక్కువ జీతనష్టపు సెలవు వాడుకున్న సందర్భాలలో ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవాలి.

**6. F.R. 22 a (i), F.R. 31 (2) మరియు ఇంక్రిమెంటు తేది :**

F.R. 22 a (i) ప్రకారం ప్రస్తుతం వున్న పోస్టునుండి అంతకంటే అధిక విధులు, ప్రాముఖ్యత గల పోస్టునకు ప్రమోషన్ ఇచ్చినపుడు. క్రింది పోస్టు వేతనంకంటే హెచ్చు వేతనం స్థిరీకరణ జరుగుతుంది. ఈ మౌలిక నియమంలోని ముఖ్యమైన అంశం ఏమిటంటే F.R. 22 a (i) ప్రకారం వేతన స్థిరీకరణ జరిగినపుడు ఒక సంవత్సరం తరువాతనే ఇంక్రిమెంటు ఇవ్వాలి.

F.R. 31 (2) ఈ నియమం F.R. 22 a (i) నకు అనుబంధం మాత్రమే. F.R. 22 a (i) ప్రకారం వేతన స్థిరీకరణ జరిగినపుడు క్రింది పోస్టులోని ఇంక్రిమెంటు తేదీ నాటి వేతనంకంటే ప్రమోషన్ నాటి వేతనం తక్కువగా కాని సమానంగా కాని వుంటే అట్టి తేదీనాడు ప్రమోషన్ స్కేలులో పునఃస్థిరీకరణ జరగాలి. చాలామంది అనుకున్నట్లుగా F.R. 31 (2) ప్రకారం ఇంక్రిమెంటు తేదీ నాడు ఇంక్రిమెంటు ఇవ్వడమే అనడం సరికాదు. ఈ మౌలిక నియమం వర్తిస్తే పాత ఇంక్రిమెంటు తేదీ కొనసాగుతుంది. Automatic Advancement

Scheme ప్రకారం మంజూరయ్యే వేతన స్కేళ్లు (8/16 వేతన స్కేళ్లు) అధిక విధులు, ప్రాధాన్యతగల స్కేళ్లుగా పరిగణించి F.R.22 a (i) మరియు F.R. 31 (2) ప్రకారం వేతనం స్థిరీకరిస్తారు.

## 7. ఇంక్రిమెంటు తేది - ప్రీపోన్‌మెంట్లు :

నూతన వేతన స్కేళ్లు అమలులోనికి వచ్చినపుడు సీనియర్, జూనియర్, ఇద్దరి వేతనం ఒకే స్టేజి వద్ద స్థిరీకరణ బరగడం సాధారణంగా జరుగుతూ వుంటుంది. వేతన స్థిరీకరణ జరిగిన తర్వాత జూనియర్ ఇంక్రిమెంటు తేది ఆలస్యంగా వుండటం కూడా జరుగుతూ వుంటుంది. జూనియర్‌తోపాటు సీనియర్‌కు కూడా అదే తేదీన ఇంక్రిమెంటు ఇవ్వడమే ఇంక్రిమెంటు (ప్రీపోన్‌మెంటు) (Increment Preponement).

ఉదాహరణకు 1986 స్కేళ్లలో ఒక సీనియర్, జూనియర్ ఇంక్రిమెంటు అనామలి (Anamaly) పరిశీలిద్దాం.

| తేది | జూనియర్ | సీనియర్ | రిమార్కులు |
|---|---|---|---|
| 1-8-85 | Rs.575 | | |
| 1-3-86 | | Rs.590 | |
| 1-7-86 | Rs.1185 | Rs.1185 | |
| 1-8-86 | Rs.1220 | | |
| 1-3-87 | | Rs.1220 | |
| 1-8-86 | | Rs.1220 | ప్రీపోన్‌మెంటు జరిగిన తర్వాత |

ఈ ప్రీపోన్‌మెంటు సౌకర్యం 1974, 78, 1986, 1993, వేతన స్కేళ్లలో F.R. 22 (B) వర్తించే సందర్భాలలో మరియు Automatic Advancement పథకం వర్తించే సందర్భాలలో వున్నది.

అయితే ఇటీవల జరిగిన 1999 వేతన స్కేళ్లలో నిరాకరించారు. ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించవలసి వున్నది.

## 8. ఇంక్రిమెంటు తేది నిలుపుదల సందర్భాలలో :

A.P.C.C.A. Rules 1991 ప్రకారం తప్పుడు ప్రవర్తన, విధి నిర్వహణలో అలక్ష్యం చూపించిన ఉద్యోగిపై తీసుకొనే క్రమశిక్షణ చర్యలో భాగంగా ఉద్యోగి వార్షిక ఇంక్రిమెంటును రెండు రకాలుగా నిలుపుదల చేయవచ్చును.

1. Without Cumulative Effect : ఈ శిక్ష Minor Penalty రకానికి చెందినది. F.R. 24 (1) ప్రకారం కేవలం ఒక సం॥ మాత్రమే లేదా అంతకంటే ఎక్కువ/తక్కువ సం॥లు ఇంక్రిమెంటు నిలుపుదల చేసి తదుపరి ఇంక్రిమెంటు తేదీనాడు విడుదల చేయబడుతాయి. అంటే ఈ పద్ధతిన సదరు ఉద్యోగి ఒక్క సం పాటు లేదా అంతకంటే ఎక్కువ లేదా తక్కువ కాలం పాటు తన ఇంక్రిమెంటు అరియర్స్ పోగొట్టుకుంటాడు.

2. With Cumulative Effect : ఈ శిక్ష Major Penalty రకానికి చెందినది. ఒక ఉద్యోగికి ఈ శిక్ష వేసే ముందు విచారణాధికారిని నియమించాలి. సదరు ఉద్యోగికి తన వాదనను వినిపించేటందుకు పూర్తి అవకాశం ఇవ్వాలి. ఉద్యోగికి ఛార్జిషీటు అందించడమేకాక ఏయే సాక్ష్యాధారాల ప్రకారం ఉద్యోగిపై ఆరోపణలు చేయబడినాయో అవి కూడా అందించాలి. ఈ శిక్ష ప్రకారం ఉద్యోగి శాశ్వతంగా ఆ ఇంక్రిమెంటు(ట్లు) కోల్పోతాడు.

## 9. స్టాగ్నేషను ఇంక్రిమెంట్లు :

తక్కువ వేతన స్కేలులో ఎక్కువ కాలం పని చేసే ఉద్యోగులు వారి వేతన స్కేలులో గరిష్ట వేతనం చేరుకొనే అవకాశం వున్నది. అటువంటి వారు భవిష్యత్తులో ఇంక్రిమెంట్లు లేక అదే వేతనముపై పదవీ విరమణ పొందేవరకు, లేదా వేతన స్కేలు మారేవరకు పని చెయ్యవలసి వుంటుంది. అటువంటి వారికి న్యాయం చేసేటందుకు స్టాగ్నేషను ఇంక్రిమెంటు మంజూరు చేసే పద్ధతి 993 వేతన స్కేలు వరకు వున్నది. ఆ విధంగా 3 స్టాగ్నేషను ఇంక్రిమెంట్లు వరకు పొందే అవకాశం నూతన వేతన స్కేళ్లలో రద్దుపరచబడినది. 22 సం॥ల (S.P.P. II) స్కేలు రద్దుపరచడం వలన చాలామంది సీనియర్ ఉద్యోగులు తమ తమ వేతన స్కేళ్లలో గరిష్టం చేరుకున్నారు. ఇటువంటి వారికి స్వాంతన చేకూర్చడానికి స్టాగ్నేషన్ ఇంక్రిమెంటు విధానం పునఃప్రవేశపెట్టాల్సివుంది.

# INCREMENTs

***ఇంక్రిమెంట్లు***

♦ ఒక సంవత్సర కాలము పాటు సంతృప్తికరంగా సేవలందించిన ఉద్యోగికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని వార్షిక ఇంక్రిమెంట్లు అందురు.

♦ ఒక ఉద్యోగిపై ఆరోపణలు చార్జిషీటు పెండింగ్ లో ఉంటే తప్ప ఆ ఉద్యోగి వార్షిక ఇంక్రిమెంటు నిలపరాదు.

♦ APFC లోని ఫారం-49 లో డ్రాయింగ్ అధికారి ఇంక్రిమెంట్ ధృవపత్రంపై సంతకం చేసి వేతన బిల్లుకు జతపరచకపోతే ,ప్రభుత్వ ఉద్యోగికి ఇంక్రిమెంటు చెల్లించారు.

*(G.O.Ms.No.212 Fin Dt:16-05-1961)*

♦ నెల మధ్యలో ఇంక్రిమెంట్ తేది ఉంటే అదే నెల మొదటి తేదికి మార్చబడుతుంది.

*(G.O.Ms.No.133 Fin Dt:13-05-1974)* *(G.O.Ms.No.546 Edn Dt:05-07-1974)*

♦ DSE ఉత్తర్వులు 3781/74 Dt:13-22-1974 ప్రకారం దండన క్రింద ఇంక్రిమెంట్లను నిలిపివేసిన కేసులలో ఇంక్రిమెంట్లు దండన సమాప్తమైన తేది నుండి మంజూరు చేయబడతాయి/పునరుద్ద రించబడతాయి.

♦ ఉద్యోగి సెలవులో ఉన్నప్పుడు ఇంక్రిమెంట్లు మంజూరు చేయరాదు. డ్యూటీలో చేరిన తరువాతే మంజూరుచేయాలి.

*(Memo.No.49463 Dt:06-10-1974)*

♦ ఉద్యోగి మొదటి వార్షిక ఇంక్రిమెంట్ 12 నెలలు పూర్తికాకుండానే మంజూరు చేయబడుతుంది.

*Eg: ఒక ఉద్యోగ నియామక తేది 28-12-2012 సదరు ఉద్యోగి మొదటి ఇంక్రిమెంట్ 01-12-2013 న మంజూరు అవుతుంది.*

♦ నెల ఆఖరి రోజు సాయంత్రం నూతనంగా సర్వీసులో చేరినవారు తరువాత నెల మొదటి తేది నుండి జీతమునకు అర్హులు.జీతం తీసుకున్న నెలయే ఇంక్రిమెంట్ తేది అవుతుంది.

♦ వార్షిక ఇంక్రిమెంట్ కు లెక్కించబడిన కాలమే అప్రయత్న పదోన్నతి పథకం(AAS) స్కేళ్ళ మంజూరుకు పరిగణించబడుతుంది.

*ఇంక్రిమెంట్ కు పరిగణింపబడు కాలము*

-ఒక వేతన స్కేలు లో ఉద్యోగి చేసిన డ్యూటీ కాలం.

-అన్ని రకాల సెలవులు(జీత నష్టపు సెలవు తప్ప)

-డిప్యూటేషన్ పై పనిచేసిన కాలము.

-అనుమతించబడిన మేరకు జాయినింగ్ కాలం.

-పై పోస్టులో గడిపిన కాలం క్రింది పోస్టులో ఇంక్రిమెంట్ కు పరిగణించబడుతుంది.

-ప్రభుత్వ సెలవులు మరియు వెకేషన్ కాలం.

- ఉద్యోగం చేస్తూ పొందిన శిక్షణా కాలం (డ్యూటీ గా పరిగణించబడి నప్పుడు మాత్రమే)

□ *ఇంక్రిమెంటునకు పరిగణింపబడని కాలం* □

-జీతనష్టపు సెలవు ఇంక్రిమెంట్ కు పరిగణించబడదు.సదరు సెలవు వాడుకున్న రోజులు ఇంక్రిమెంటు వాయిదా పడుతుంది.

- *జీతనష్టపు సెలవు వాడు కొన్నానూ ఇంక్రిమెంటు వాయిదా పడని సందర్భము:*

-వైద్య కారణాలపై,శాస్త్ర,సాంకేతిక ఉన్నత విద్యకై ఇంకా ఉద్యోగ పరిధిలో లేని కారణాలపై జీతనష్టపు సెలవు వాడుకొన్ననూ 6 నెలల వరకు సెలవు కాలాన్ని ఇంక్రిమెంటుకు లెక్కించు అధికారం ప్రభుత్వ శాఖాధిపతులకు ఇచ్చింది(ఉపాధ్యాయుల విషయంలో కమిషనర్ మరియు విద్యా సంచాలకుల వారు)

*(FR-26(2)) & G.O.Ms.No.43 F&P Dt:05-02-1976)*

- 6 నెలల కంటే ఎక్కువ జీతనష్టపు సెలవు వాడుకున్న సంధర్భాలలో ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవాలి.

□ *ఇంక్రిమెంట్లు నిలుపుదల సందర్భాలు:* □

-తప్పుడు ప్రవర్తనా,విధి నిర్వహణలో అలక్ష్యం కారణంగా క్రమశిక్షణా చర్యగా ఉద్యోగి వార్షిక ఇంక్రిమెంట్లు 2 రకాలుగా నిలుపుదల చేయవచ్చును.

□ *Without Cumulative Effect:*

FR-24(1) ప్రకారం కేవలం ఒక సం॥ మాత్రమే నిలుపుదల చేసి తదుపరి ఇంక్రిమెంట్ తేది నాడు విడుదలచేస్తారు.అంటే సదరు ఉద్యోగి ఒక సం॥ పాటు లేదా అంతకన్నా తక్కువ కాలం ఏరియర్స్ పోగొట్టుకుంటారు.

□ *With Cumulative Effect:*

దీన్ని అమలుచేసే ముందు విచారణాధికారిని నియమించాలి.సదరు ఉద్యోగి తన వాదనను వినిపించేందుకు అవకాశం ఇవ్వాలి.ఉద్యోగికి చార్జిషిటు అందించడమే కాకుండా ఏ సాక్ష్యాధారాల ప్రకారం ఉద్యోగిపై ఆరోపణ చేయబడినదో కూడా అందించాలి.ఈ శిక్ష ప్రకారం ఉద్యోగి శాశ్వతంగా ఇంక్రిమెంటు కోల్పోతాడు.

## *ఇంక్రిమెంట్లు-రకాలు:*

❇ *స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు:* ❇

-తక్కువ వేతన స్కేలు యందు ఎక్కువ కాలం పనిచేసే ఉద్యోగులుకు వారి వేతన స్కేల్ లలో గరిష్ఠం చేరుకునే అవకాశం ఉంది.అటువంటి వారు భవిష్యత్తు లో ఇంక్రిమెంట్లు లేక అదే వేతనంపై పదవీ విరమణ పొందేవరకు లేదా వేతన స్కేలు మారే వరకు పనిచేయాల్సి ఉంటుంది. అటువంటి వారికి న్యాయం చేసేందుకు స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు మంజూరుచేస్తారు. ఈ స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లను అన్ని రకాల సౌలభ్యాల కొరకు (ఫిక్సేషన్,ప్రమోషన్లు, AAS )లకు పరిగణిస్తారు.

10వ పి.అర్.సి లో 5

స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు మంజూరుచేయబడ్డాయి. *(G.O.Ms.No.152 F&P Dt:04-11-2000)* (G.O.Ms.No.25 F&P Dt:18-03-2015)*

✳*ప్రిపోన్మెం ట్ ఆఫ్ ఇంక్రిమెంట్:* ✳

-ఉద్యోగుల వేతన స్థిరీకరణ సందర్భాలలో గాని,పదోన్నతి పొందిన స్థితిలో గాని,వేతన నిర్ణయం చేయవలసి వచ్చినప్పుడు,జూనియర్,సీనియర్ ఉద్యోగుల వేతనం ఒకే స్కేలు లో ఒకే దశ యందు వేతన స్థిరీకరణ కాబడి సీనియర్ ఉద్యోగి కంటే జూనియర్ ఉద్యోగి ఎక్కువ వేతనం పొందుతున్న సందర్భంలో సీనియర్ ఉద్యోగి ఇంక్రిమెంట్ తేదీని జూనియర్ ఇంక్రిమెంట్ తేదికి ప్రీపోన్ చేయబడి వేతన రక్షణ కలుగజేయుట నే ప్రీపోన్మెంట్ ఆఫ్ ఇంక్రిమెంట్ అందురు.

□ *ఇంక్రిమెంట్లు కొన్ని ముఖ్యాంశాలు:* □

- ఆఫీసులో పనిచేసే ఉద్యోగుల యొక్క ఇంక్రిమెంట్ ఏ నెలలో ఉన్నదో తెలుసుకోవడానికి ప్రత్యేకంగా ఒక రిజిస్టరు (ఇంక్రిమెంటు వాచ్ రిజిష్టర్) నిర్వహించాలి.

**- ఉద్యోగి తన వార్షిక ఇంక్రిమెంటు మంజూరు చేయాలని విన్నవించుకోనవసరం లేదు.గడువు తేదీన డ్రాయింగ్ అధికారే సర్టిఫికెట్ పై స్వయంగా సంతకం చేయాలి.** ***(Memo.No.16965/77/A&L/185 Dt:13-02-1987)***

- అర్జిత సెలవు లో(EL) కొనసాగుతూ మరణించినా,రిటైర్ అయినా సెలవు కాలంలో మొదటి 120 రోజులలో డ్యూ ఉన్న ఇంక్రిమెంట్ పెన్షన్,గ్రాట్యూటీలకు లెక్కించబడుతుంది.

- డైస్ నాన్ గా పరిగణించిన కాలము ఇంక్రిమెంట్లకు పరిగణించబడదు- *FR 18*

-ఉద్యోగి పదవీ విరమణ చేసిన మొదటి రోజున ఇంక్రిమెంట్ 'డ్యూ' ఉంటే దానిని నోషనల్ గా పరిగణించాలి.పెన్షనరీ ప్రయోజనాలకు లెక్కించాలి.కాని పదవీ విరమణ తరువాత చెల్లించే ఫైనల్ ఇంక్రిమెంట్ ఆఫ్ ఎర్న్ డ్ లీవ్ కు ఈ నోషనల్ ఇంక్రిమెంట్ పరిగణలోకి తీసుకోరాదు.

*(G.O.Ms.No.352 Fin Dt:27-10-1998)*

-ఏదైనా పరీక్షా లేదా టెస్టు వల్ల ప్రభుత్వ ఉద్యోగికి ఏదైనా హక్కు లేదా మినహాయింపు వచ్చినట్లయితే ఆ సౌలభ్యం చివరి పరీక్ష తేది నుండి మంజూరైనట్లుగా భావించాలి. *****************

***ఫండమెంటల్ రూల్స్ (ఫిక్సేషన్లు-ఇంక్రిమెంట్లు)***

*ఒక ఉద్యోగి వేరొక పోస్టునందు నియమించబడి నప్పుడు లేక ప్రమోషను పొందినప్పుడు ఫండమెంటల్ రూల్స్ 22,30,31 ననుసరించి అతని వేతన స్థిరీకరణ జరుగుతుంది. అయితే ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులిచ్చిన సందర్భంలో బాధ్యత మార్పుతో సంబంధం లేకుండగనే ఈ నిబంధనల ప్రకారము వేతన స్థిరీకరణ చేయబడుతుంది. సెలక్షన్ గ్రేడు, 6/12/18/24 సంవత్సరముల స్కేల్సు, రివైజ్డ్ పే స్కేల్సు, మొ,, వానియందు ఆ విధంగానే వేతన స్థిరీకరణ చేయబడుచున్నది.*

*అట్లే ఉద్యోగి యొక్క సర్వీసును బట్టి ఇంక్రిమెంట్లు మంజూరు చేయబడతాయి. వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు, ప్రీపోన్మెంటు, పోస్టు పోన్మెంటు మొదలుగునవి ఫండమెంటల్ రూల్సు 24, 26, 27ననుసరించి చేయబడతాయి.*

*F.R.22(a) (i)* : అదనపు బాధ్యతలతో కూడిన పోస్టునందు నియమించబడినప్పుడు, నూతన స్కేలు నందలి *'తదుపరి పై స్టేజి' వద్ద వేతన స్థిరీకరణ జరుగును.* *అట్టి వేతన స్థిరీకరణ జరిగిన తేదీ నుండి 12 నెలల సర్వీసు నిండిన పిదప ఇంక్రిమెంటు ఇవ్వబడుతుంది.*

ఉదా : 21,230-63,010 స్కేలులో రూ. 25,840/- వేతనము తీసుకొనే ఉద్యోగి 28,940 - 78,910 స్కేలు గల పోస్టులో నియమించబడినప్పుడు అతని వేతనము రూ. 28,940గా స్థిరీకరించబడుతుంది.

*F.R.22(a) (ii)* : *అదనపు బాధ్యతలు లేని పోస్టునందు నియమించబడినప్పుడు, నూతన స్కేలు నందలి ‘‘దిగువస్టేజి' వద్దనే వేతన స్థిరీకరణ జరుగుతుంది.* అయితే -

*ఎ) ఒకవేళ పాత స్కేలులోని మూల వేతనమునకు సరిసమానమైన స్టేజి నూతన స్కేలులో వున్నచోఅట్టి 'సమాన స్టేజి' వద్ద వేతన స్థిరీకరణ జరుగుతుంది. పాత ఇంక్రిమెంటు తేదీ కొనసాగుతుంది.*

ఉదా: *21,230-63,010 స్కేలులో రూ. 30,580/-లు వేతనం పొందుతున్న ఉద్యోగి 28, 940 - 78,910 స్కేలు లో నియమించబడినప్పుడు అతని వేతనము రూ 30,580ల వద్దనే స్థిరీకరించబడుతుంది.*

*బి) ఒకవేళ పాత స్కేలులోని మూలవేతనమునకు సమానమైన స్టేజి లేనిచో దిగువ స్టేజి వద్ద వేతన స్థిరీకరణ జరుగుతుంది. వేతన వ్యత్యాసము 'పర్సనల్ పే'గా నమోదు చేయబడుతుంది. పాతఇంక్రిమెంటు తేదీ కొనసాగుతుంది.* (93, 99,05, 10, 15 స్కేళ్ళలో అన్నీ సమాన స్టేజీలే వుంటాయి.*

*సి) పాత స్కేలులోని మూలవేతనము నూతన స్కేలు యొక్క మినిమం కంటే తక్కువగా నున్నప్పుడు అట్టి మినిమం వద్ద వేతన స్థిరీకరణ జరుగుతుంది. సంవత్సరం సర్వీసు తదుపరి మాత్రమే ఇంక్రిమెంటు ఇవ్వబడుతుంది.*

ఉదా : *రూ. 21,230-63,010 స్కేలులో రూ. 25,840/-లు పొందుచున్నచో, 28,940-78,910 స్కేలులో రూ. 28,940/- వద్ద వేతన స్థిరీకరణ జరుగుతుంది.*

*F.R.22(a) (iv)* : ఉద్యోగి *పబ్లిక్ సర్వీస్ కమీషన్ చే ఎంపిక చేయబడిన మరొక పోస్టులో నేరుగా నియమించబడినప్పుడు పాత పోస్టులోని వేతనమునకు తక్కువ కాకుండా క్రొత్త పోస్టులోని వేతనము స్థిరీకరించబడుతుంది.*

*F.R.22 B*: నిబంధన ననుసరించి *వేతన స్థిరీకరణ రెండువిధములుగా చేయవచ్చును. వాస్తవ ప్రమోషన్ తేదీనాడైనను లేక ప్రమోషన్ పొందిన పిదప క్రింది పోస్టులోని తదుపరి ఇంక్రిమెంటుతేదీనాడైనను వేతన స్థిరీకరణ చేయవచ్చును.*

*జిఓ.ఎంఎస్.నం. 145, తేది. 19.05.2009 ప్రకారము ఉద్యోగి ఎటువంటి ఆప్షన్ ఇవ్వకుండగనే ఉద్యోగికి ప్రయోజనకరమైన విధముగా ప్రమోషన్ తేదీ లేక తదుపరి ఇంక్రిమెంటు తేదీలలో దేనికైననూ వేతన నిర్ణయం చేయవలెను.*

ఉదా: *21,230-63,010 స్కేలులో రూ. 28,120/-లు వేతనం పొందుతూ పదోన్నతి పొందినచో పదోన్నతి పొందిన రోజున వేతనం రూ. 28,940/-లుగా ఎస్ఆర్ 223(1) ప్రకారం నిర్ణయించి తదుపరి ఇంక్రిమెంటు తేదీ నాటికి ఒక నోషనల్ ఇంక్రిమెంటు రూ. 820/-లు కలిపి వేతనాన్ని రూ 28,940-78,910 స్కేలులో తదుపరి స్టేజి వద్ద అనగా రూ 30,580/-లుగా వేతన స్థిరీకరణ జరుగుతుంది.*

*FR 31 (2)*: నిబంధన ఎస్ఆర్ 22కు అనుబంధమైనది. *దీని ప్రకారం సబ్ స్టాంటివ్ (క్రింది) పోస్టులో కొనసాగివుంటే ఇంక్రిమెంటు మంజూరు వలన గాని లేక ఇతర మంజూరుల వలనగాని ఆ స్కేలులోని వేతనము పెరిగినచో, అట్టి పెరుగుదల తేదీన అఫిషియేటింగ్ (పై) స్కేలులోని అతని వేతనము తదుపరి పై స్టేజి వద్ద పునస్థిరీకరణ చేయబడుతుంది.* (లాభకరమైనప్పుడు)

ఉదా : *21,230-63,010 స్కేలులో రూ. 30,580/-లు పొందుచున్న ఉద్యోగి వేతనము 28,940 - 78,910 స్కేలులో రూ. 31,460/-ల వద్ద స్థిరీకరణ జరుగుతుంది. అయితే పాత స్కేలులోని ఇంక్రిమెంటు వలన వేతనము రూ. 31,460/-లుగా పెరుగుతుంది. కనుక సదరు ఇంక్రిమెంటు తేదీన క్రొత్త స్కేలులో అతని వేతనము 32,340/- వద్ద పునఃస్థిరీకరణ చేయబడుతుంది.*

*F. R. 26*: నిబంధన ననుసరించి *వార్షిక ఇంక్రిమెంటు మంజూరు చేయబడును. వార్షిక ఇంక్రిమెంటు మంజూరుకు - ఒక పోస్టులోని డ్యూటీ కాలము, జీత నష్టములేని సెలవు కాలము, ఫారిన్ సర్వీసు కాలము, జాయినింగ్ కాలము మొదలగునవి లెక్కించబడతాయి. అనారోగ్య కారణముపై గాని, ఉన్నత శాస్త్ర, సాంకేతిక విద్యనసభ్యసించు కారణముపై గాని పెట్టిన జీతనష్టపుసెలవు 6 నెలల కాలపరిమితికి లోబడి ఇంక్రిమెంటుకు పరిగణించ బడుతుంది. అందుకుగాను సంబంధిత శాఖాధిపతి అనుమతిని పొందవలసి వుంటుంది. శిక్షా చర్యగా సస్పెండు చేయబడిన కాలము ఇంక్రిమెంటుకు లెక్కించబడదు.*

*FR 27*: నిబంధన ననుసరించి *జూనియర్ కంటే సీనియర్ తక్కువ వేతనము పొందుచున్న సందర్భములో- ప్రీమెచ్యూర్ ఇంక్రిమెంట్ (ప్రీపోన్మెంట్) మంజూరు చేయబడుతుంది. ఒక పోస్టును మంజూరు చేయు అధికారియే అట్టి ఇంక్రిమెంటును మంజూరు చేయు అధికారము గలిగి యుండును.**అయితే ప్రభుత్వపు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా సదరు అధికారము దాఖలు పరచబడిన సందర్భములో సంబంధిత క్రింది అధికారులు కూడా అట్టి ఇంక్రిమెంటును మంజూరు చేయవచ్చును.*

*ప్రీపోన్మెంట్ తోపాటు స్టెప్పింగ్ అప్ కూడా యీ నిబంధన క్రిందే చేయబడుతుంది.*

*F R 24* : నిబంధన అనుసరించి *దుష్ప్రవర్తన గల లేక అసంతృప్తికరమైన విధముగా విధులను నిర్వహించుచున్నట్టి ఉద్యోగిపై శిక్షా చర్యగా ఇంక్రిమెంటును కొంత కాలము నిలుపు చేయవచ్చును.*

*ఇంక్రిమెంటు మంజూరు చేయు అధికారియే అట్టి నిలుపుదల చేయవచ్చును.* ఈ నిలుపుదల

*రెండు విధములు - 1. క్యుములేటివ్ ఎఫెక్టుతో - అనగా ప్రతి సంవత్సరము నిర్ణీత కాలము వాయిదా పడుతుంది.*

*2. క్యుములేటివ్ ఎఫెక్టు లేకుండా - అనగా ఆ ఒక్క సంవత్సరమునకు మాత్రమే నిర్ణీత కాలము వాయిదా పడుతుంది.*